జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త. కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 30-8-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 439 పేజీలు: 4 వెల : రూ.7




## డీఆర్‌డీఏలో అవినీతి..
# అనకొండలు

* అవినీతి బహిర్గతం * ప్రధాన సూత్రధారి రమణ
* గురు రాఘవేంద్ర ఏజెన్సీ ద్వారానే లావాదేవీలు
* కోటికి ఇరవై లక్షల పని.. ఎనభై లక్షలు పక్కదారి
* అధికారులు నన్నే వాడుకున్నారంటున్న వెంకటరమణ
* స్వాతంత్ర్య దినోత్సవ శకటానికి రెండున్నర లక్షలు ఖర్చు
* తప్పులు జరిగిపోయాయని ఒప్పుకున్న సూత్రధారి
* బయటపడిన వాస్తవాలతో శాఖలో ప్రకంపనలు
* పీడీ కిరణ్ కుమార్ సీరియస్ * విచారణ ఆదేశాలు

**శ్రీకాకుళం, ఆగస్టు 29(వార్త):** శ్రీకాకుళం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో అవినీతి వ్యవహారం ఒక్కొక్కటిగా బహిర్గతమవుతోంది. ఇప్పటివరకు బోగస్ కంపెనీల పేర్లతో కోట్లు మింగిన వ్యవహారం బయటపడగా, ఇప్పుడు వెంకటరమణ తన సన్నిహితులతో పంచుకున్న వాపోయే మాటలు సంచలనానికి దారితీశాయి. "అంతా గురు రాఘవేంద్ర ఏజెన్సీ ద్వారానే జరిగింది. కోటి రూపాయలకు చూపిన పనికి ఇరవై లక్షలు మాత్రమే ఖర్చు చేశాం. మిగిలిన ఎనభై లక్షలు పంపిణీ అయ్యాయి" అని అతను తనవారితో చెప్పినట్లు సమాచారం. వెంకటరమణ తన సన్నిహితులకు చెప్పిన మాటల్లో, "అన్ని స్థాయిల అధికారులు నన్ను వాడుకున్నారు. మొబైల్ ఫోన్లు నుండి టూర్ కోసం కార్ల వరకూ అన్నీ నేను సమకూర్చాను" అని వాపోయాడు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం కోసం వాడిన శకటానికి రెండు లక్షల యాభై వేల రూపాయలు ఖర్చు చేశామని కూడా పేర్కొన్నాడు. "ఎన్నో తప్పులు జరిగిపోయాయి, పరిస్థితులు అలా నెట్టుకొచ్చాయి" అని అతను ఒప్పుకున్నట్లు తెలుస్తోంది.





### శాఖలో ప్రకంపనలు

ఈ సమాచారం బయటకు రావడంతో శాఖలో తీవ్ర ప్రకంపనలు సృష్టించింది. ఇప్పటికే కోట్లు మింగిన వ్యవహారం వెలుగులోకి రావడంతో అధికారుల నిర్లక్ష్యం బహిర్గతమైందని ప్రజలు ఆరోపిస్తుండగా, ఇప్పుడు వెంకటరమణ స్వయంగా చెప్పిన మాటలు మరింత బలమైన ఆధారంగా మారాయి.

### ప్రాజెక్టు డైరెక్టర్ సీరియస్

ప్రస్తుతం బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్ కుమార్ ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించారు. అన్ని కోణాలనుంచి వివరాలు సేకరించి, విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఏ ఏజెన్సీ పేరుతో ఎంత పని జరిగిందో, ఎంత మొత్తంలో బిల్లులు క్లియర్ అయ్యాయో పరిశీలించాలని సంబంధిత విభాగాధికారులకు సూచించారు. అధికారుల ప్రమేయం, ఖాతాల లావాదేవీలు, శిక్షణ కేంద్రాల ఖర్చులు, వాహన అద్దె బిల్లులు అన్నింటినీ సమగ్రంగా పరిశీలించాలని నిర్ణయించారు. ఈసారి విచారణ నిజాయితీగా జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. "ఒక చిన్న ఉద్యోగి కోట్లు కాజేయడం సాధ్యం కాదు. వెనుక ఉన్న పెద్దలను బహిర్గతం చేయాలి. విచారణ కేవలం చూపు కొరకు కాకుండా, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని స్థానిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.






## వైసీపీ సభ్యుల..
# వాకౌట్



* డీసెంట్ ఇస్తే పట్టదా అంటూ ఆగ్రహం
* కోరం లేకుండా సమావేశం ఎలా నిర్వహిస్తారని ధ్వజం
* కౌన్సిల్ సమావేశం నిబంధనలు మేరకే: చైర్మన్ గిరిబాబు, కమిషనర్ రామారావు



**పలాస, ఆగస్టు 29 (వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షత శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. అనంతరం సమావేశం కొనసాగించడంతో కోరం లేకుండా చైర్మన్, కమిషనర్ ఆరుగురు టిడిపి కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారని ఆరోపిస్తూ సమావేశ మందిరం ఎదుట వైసీపీ సభ్యులు బైఠాయించారు. దీనిపై చైర్మన్ బల్ల గిరిబాబు, కమిషనర్ ఎన్.రామారావు సమావేశానికి కోరం ఉందని, నిబంధనల మేరకు సమావేశం నిర్వహించడం జరిగిందని సభ్యులకు వివరణ ఇచ్చారు. సమావేశం ప్రారంభంలోనే వైసీపీకి చెందిన కౌన్సిలర్లు దుర్గాశంకర్ పండా, పిచ్చక అజయ్, పి.ప్రసాద్, బెల్లాల శ్రీనులు గత సమావేశంలో తాము ఇచ్చిన డీసెంట్ పై అనంతరం జరిగిన పరిణామాలు తమకు ఇంత వరకు సమాచారం ఇవ్వలేదని, దీనిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారు అన్న దానిపై అధికారులను నిలదీశారు. దీనిపై చైర్మన్ బల్ల గిరిబాబు స్పందిస్తూ డీసెంట్లో మూడు రోజుల్లో తమకు సమాచారం ఇవ్వాలని కొరితే నోటీస్ బోర్డులో పెట్టేవారమని, దీనిని మినిట్ బుక్లో రాసి, కలెక్టర్‌కు పంపించడం జరిగిందన్నారు. దీనిపై వైసీపీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తు గత నమావేశం డీసెంట్‌కు నమాధానం లేకపోతే సమావేశాలకు రావడం ఎందుకని సమావేశం నుంచి వాకౌట్ చేశారు. అనంతరం ఆరుగురు టిడిపి సభ్యులతో సమావేశం కొనసాగించగా, దీనిని నిరసిస్తూ వైసీపీ సభ్యులు సమావేశ మందిరం ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు. కోరం లేకుండా ఎలా సమావేశం నిర్వహిస్తారని కమిషనర్ ఎన్.రామారావుకు నిలదీశారు. దీనిపై కమిషనర్ సమాధానం చెబుతూ కోరంకు 11 మంది సభ్యులు అవసరమని మినిట్ బుక్‌లో 11 మంది సభ్యులు సంతకాలు చేయడంతో కోరం నరిపోవడంతో నిబంధనల మేరకు చైర్మన్ అనుమతితో సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, కౌన్సిలర్లు బోర చంద్రకళ, తంగుడు ఆశాలత, జోగ త్రివేణి, శర్వాణ గీత, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## పాఠశాల
# సామగ్రి ధ్వంసం

**ఎల్‌ఎన్‌పేట, ఆగస్టు 29 (వార్త):** మండలంలోని కొమ్మువలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల ఆవరణలోకి చొరబడి విద్యుత్ సామగ్రి, తలుపులు, వాటర్ పైపులు, మొక్కలను ధ్వంసం చేశారు. ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్లు ఆర్.చలపతిరావు, యాళ్ల బాలరాజు, గ్రామస్థులు పొన్నాన రామక్రిష్ణ మాస్టారు, పొన్నాన, ధర్మారావు, పి.శ్రీనువాస రావు, ఆర్.లక్ష్మణరావు, గేదెల ఆదినారాయణ, రావాడ రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న సరుబుజ్జిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## రామపాలెంగా మార్చండి

**మెళియాపుట్టి, ఆగస్టు 29(వార్త):** సానిపాలెం పేరుతోనున్న తమ గ్రామం పేరును రామపాలెంగా పేరు మార్పు చేయాలని యువకులు గ్రామస్తులు ప్రతి ఒక్కరూ వచ్చి తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు పాపారావును మండలంలోని పద్ద పంచాయతీ పరిధిలో గల సానెపాలెం యువకులు, గ్రామస్తులు కలిసి తమ గ్రామం పేరును రికార్డుల్లో రామపాలెంగా మార్చాలని విన్నవించారు.తమ గ్రామం పేరును తెలుపుటకు ఇబ్బందికరంగా ఉందని అంతేకాకుండా ఇతరుల వద్ద ప్రత్యామ్నాయంగా ఉందని కాబట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

**- ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి**

**-కాశీబుగ్గ పోలీసు స్టేషన్‌లో గ్రీవెన్స్ నిర్వహణ**

**పలాస, ఆగస్టు 29(వార్త):** ప్రజా పిర్యాదులు కార్యక్రమంలో స్వీకరించే అర్జీలు పరిష్కారానికి పోలీసు అధికారులు సత్వర చర్యలు చేపట్టి సత్వరమే పిర్యాదు దారులకు న్యాయం చేయాలని ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి వెల్లడించారు. శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ లో వివిధ సమస్యలపై ప్రజలు నుంచి జిల్లా ఎస్పీ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కాశీబుగ్గ,టెక్కలి సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల కోసం ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ లో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు నిర్వహించిన ప్రజా పిర్యాదులు కార్యక్రమంలో ఆయా పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు పిర్యాదు దారులు తమ వినతి పత్రాలను అందజేశారు. అర్జీలు స్వీకరించిన వినతలను ఎస్పీ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి త్వరిత గతిన పరిష్కరించాలని అక్కడికక్కడే ఆదేశించారు. ఈ ప్రజా పిర్యాదులల్లో పౌర సంబంధాలు, కుటుంబ, ఆస్తి గొడవలు, మోసపూరితమైనవి ఇతరత్రా అంశాలపై ప్రజల వద్ద నుంచి అర్జీలు ఎస్పీ స్వీకరించారు.



# రైతులకు యూరియా ఎప్పుడిస్తారు : ఎమ్మెల్సీ నర్తు



**ఇచ్ఛాపురం, ఆగస్ట్ 29 (వార్త):** ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని రైతాంగానికి యూరియా, డి ఏ పి మొదలగు ఎరువులు సకాలంలో అందిస్తారా, ఇవ్వలేరా అంటూ ప్రభుత్వానికి శ్రీకాకుళం నియోజకవర్గం స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు నర్తు రామారావు ప్రశ్నించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో ఎరువుల కొరత పై మాట్లాడారు. ఖరీఫ్ ప్రారంభమే రెండు మాసాలు అయినప్పటికీ ఈరోజుకి ఎరువులు సకాలంలో అందించలేకపోయారని అధికారుల తీరును ఆక్షేపించారు. గత ప్రభుత్వ పాలనలో సకాలంలోనే రైతులకు విత్తనాలు ఎరువులు అందాయి అనే విషయాన్ని గుర్తు చేశారు. ఏ ఒక్క రైతు కూడా ఎరువుల కోసం పడిగాపులు కాయలేదు అని, జిల్లా నుంచి వ్యవసాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ రైతాంగానికి ఎటువంటి మేలు లేదు అని రామారావు ఆరోపించారు. ఇటీవల కురిసిన వర్షాలకు నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో సమృద్ధిగా నాట్లు పడ్డాయని, రైతులకు ఆ సంతోషం ఏ మాత్రం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రైతు సేవా కేంద్రంలో కూడా సంతృప్తికరంగా ఎరువుల పంపిణీ జరగలేదని ఆరోపించారు. ఈ విషయమై ఖరీఫ్ ఆరంభం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న సూచనలను పెడచెవిన పెట్టడం ద్వారా ఈ సమస్య ఏర్పడిందని అన్నారు. ఎరువుల కోసం జిల్లా వ్యాప్తంగా రైతులు ఆందోళన చేస్తున్న అధికారులకు మంత్రికి చీమైనా కుట్టినట్టు లేదని అన్నారు. రైతుల ఆవేదన, ఆక్రందన కూటమి నాయకులకు విని పించడం లేదని, సమీప భవిష్యత్తులో కూటమిపై పెద్ద ఎత్తున ప్రజలు తిరుగుబాటు చేస్తారని ఎమ్మెల్సీ అన్నారు. సమావేశంలో ఎంపీపీ బోర పుష్ప, మాజీ ఎంపీపీ కారింగి మోహన్ రావు, ఆసి కృష్ణరెడ్డి. ఆసి పురుషోత్తం. కరంగి త్రినాద్. దక్కత నూకయ్య. ఇసురు యాదవరెడ్డి, వైసీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఇద్దరికి పాముకాటు..తప్పిన ప్రాణాపాయం

**సంతబొమ్మాళి, ఆగస్ట్ 29 (వార్త):** సంతబొమ్మాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేర్వేరు చోట్ల గురువారం రాత్రి ఇద్దరు పాముకాటుకు గురయ్యారు. పాముకాటుకు గురైన పెద్ద మర్రిపాడు గ్రామానికి చెందిన రాజశేఖర్ (18), సుగ్గువానిపేట గ్రామానికి చెందిన దేవిడ్ రాజు (9)ను కుటుంబ సభ్యులు హుటాహుటిన నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా స్టాఫ్ నర్స్ అమర వైద్యాధికారిణులు డాక్టర్ పరిమళ నందిని ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం టెక్కలి జిల్లా ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. వాముకాటుకు గురైన వీరిద్దరూ ప్రాణాపాయం నుంచి బయటపడటంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణులు డాక్టర్ పరిమళా, నందిని మాట్లాడుతూ పాము కాటుకు గురైన వారు తక్షణమే వైద్యులను ఆశ్రయించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాముకాటుకు మందులు ఉన్నాయని సూచించారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన శివాజీ, వజ్జ

**పలాస, ఆగస్టు 29(వార్త):** గోపాలపురం గ్రామానికి చెందిన రైతు యవ్వారి వైకుంఠరావు పొలంలో విద్యుత్ షాక్ కు గురై మృతి చెందారు. మృతుడు టిడిపి సీనియర్ నాయకులు యవ్వారి మోహనరావుకు స్వంత తమ్ముడు. కాశీబుగ్గ శ్రీనివాస నగర్ లో మృతుడు వైకుంఠరావు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి గౌతు శ్యామ సుందర శివాజీ, ఎపిటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావులు శుక్రవారం పలువురు టి డి పి నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వజ్రపుకొత్తూరు మండల టిడిపి అధ్యక్షుడు సూరాడ మోహనరావు అల్లుడు నాని ఆకస్మాతుగా మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో టిడిపి నాయకులు లోడగల కామేశ్వరరావు, పీరికట్ల విఠల్, బడ్డ నాగరాజు, గాలి కృష్ణారావు, దువ్వాడ శ్రీకాంత్, దువ్వాడ హేంబాబు చౌదరి,సప్ప నవీన్,సాసుమాన చంద్రమౌళి ఎం నరేంద్ర, బుర్ల విజయ కృష్ణం రాజు తదితరులు ఉన్నారు.






## స్మారక సభను జయప్రదం చేయండి

**పలాస, ఆగస్టు 29(వార్త):** సెప్టెంబర్ 10న జరిగే విప్లవ పోరాట యోధుడు కామ్రేడ్ కుమారన్న, ఉద్యమ సహచరుడు సీతారాముల 27వ స్మారక సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ పిలుపునిచ్చారు. 27వ స్మారక సభ వాల్పోస్టర్, కరపత్రాన్ని శుక్రవారం పలాస మండలం బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనం వద్ద ఆవిష్కరించారు.కార్యక్రమంలో సిపిఐ యం.యల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవ రావు, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, పార్టీ ప్రజా సంఘాల నాయకులు గొరకల బాలకృష్ణ, జుత్తు వీరాస్వామి, ఎం.వినోద్, వి పాపయ్య, ఆర్.మాధవరావు, ఎం భీమారావు పి. కుసుమ, బి ఈశ్వరమ్మ యస్.జగన్ , బి.గోపి, అప్పయ్య, జానకమ్మ, గీత, తాతా రావు, ఎం.నారాయణ, రామారావు, లక్ష్మణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో వివాహిత మృతి



**నరసన్నపేట, ఆగస్టు 29 (వార్త):** యారబాడుకు చెందిన నరసమ్మ (37) బుధవారం రాత్రి తన కుటుంబ సభ్యులతో కలిసి స్వగృహంలో నిద్రిస్తుండగా పాము కాటుకు గురైంది. నరసమ్మ అపస్మారక స్థితిలోకి చేరుకోవడంతో నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళంలో రిమ్స్కు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

## పింఛను అప్పీల్‌కు గడువు నేటితో సరి

**వీరఘట్టం, ఆగస్టు 29(వార్త):** దివ్యాంగుల పింఛను విచారణకు వచ్చిన వారికి నోటీస్ లు జారీ చేయడం జరిగిందని డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సుధారాణి తెలిపారు. నోటీసులు అందుకున్న అభ్యర్థులు ఈనెల 30న సాయంత్రం 5 గంటలలోగా ఆన్‌లైన్‌లో అప్పీల్ చేయవచ్చన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హత కలిగి అప్పీల్ వేసిన వారికి ఒకటవ తేదీన పింఛను పంపిణీ జరుగుతుందని ఆమె చెప్పారు.

## జలుమూరులో ఆత్మహత్య..కేసు నమోదు

**జలుమూరు, ఆగస్టు 29(వార్త):** జలుమూరులో పెద్ద వీధికి చెందిన వెంకటరావు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ పి. అశోక్ బాబు తెలిపారు. వెంకటరావు (37) ఈనెల 10వ తేదీ న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు ముందుగా నరసన్నపేట ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళం తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు.

## రేపు వంశధార సాధన కమిటీ సమావేశం

**మందస, ఆగస్టు 29(వార్త):** వంశధార సాగునీరు సాధన కమిటీ సమావేశం ఈ నెల 31న నిర్వహిస్తున్నట్టు అధ్యక్షుడు మార్పు మన్మధరావు తెలిపారు. ఆదివారం ఉదయం 9గంటలకు వీరగున్నమ్మపురం హై స్కూల్ జంక్షన్ వద్దకు సభ్యులు చేరుకుని, గ్రామ కమిటీలు ఏర్పాటు, గ్రామ పంచాయతీలు తీర్మానాలు, పోస్ట్ కార్డులు సేకరించడానికి గ్రామాలు పర్యటన ఉంటుందన్నారు. సభ్యులందరూ తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## గణేశ్ నవరాత్రులు సామరస్యంగా నిర్వహించాలి

**నరసన్నపేట, ఆగస్టు 29 (వార్త):** నరసన్నపేట పట్టణంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఎస్సై దుర్గాప్రసాద్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో ఆయన మాట్లాడారు. ఎటువంటి గొడవలు, తగాదాలు లేకుండా భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఊరేగింపు, నిమజ్జన సమయాలలో ఇతరులకు ఇబ్బందులు కలిగించకూడదని ఎస్ఐ అన్నారు. గొడవలు జరిగితే 100, 112 నంబర్లకు తెలియజేయాలని సూచించారు.

## నేడు వెంకటేశ్వర కాలనీలో అన్నదానం

**శ్రీకాకుళం, ఆగస్టు 29 (వార్త):** కొత్తరోడ్డులోని ఆర్మీక్యాంటీన్ సమీపంలోని వేంకటేశ్వర కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్టు కమిటీ సభ్యుడు సపసల రుషి తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. గణ పతి ఉత్సవాలను మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహించామన్నారు. శనివారం అన్న దానం కార్యక్రమం అనంతరం స్వామి వారి ప్రతిమను నాగావళి నదిలో ఊరేగింపు నడుమ నిమజ్జనం చేస్తామన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ఇచ్ఛాపురం, ఆగస్ట్ 29 (వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలోని 4, 23 వార్డుల్లో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను టీడీపీ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు.కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ గేదెల శేఖర్, టీడీపీ పట్టణ కార్యదర్శి శాసన శేఖర్, 23వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ సంతోష్ కుమార్ రథో, సీనియర్ టీడీపీ నాయకులు గోపాలాచారి, మల్లా వైకుంఠ రావు, బాసి పార్వతీశం పాల్గొన్నారు. రత్తకన్న గ్రామంలో రేషన్ షాప్ పరిధిలో గల రేషన్ కార్డు లబ్ధిదారులకు కొత్తగా గా వచ్చిన స్మార్ట్ కార్డ్స్ ను 20 వ వార్డు మాజీ కౌన్సిలర్ సంజు రౌలో 19 వ వార్డు టీడీపీ ఇంచార్జి బుగత జగన్ , 18వ వార్డు ఇంచార్జి లేంక ప్రకాష్, వి. ర్. ఓ దున్న శంకర్, అడ్మిన్ కిరణ్ కుమార్ పంపిణీ చేశారు.





## అల్లాడ ప్రాథమిక పాఠశాలలో సరస్వతి విగ్రహం ప్రతిష్ఠ

**జలుమూరు, ఆగస్టు 29(వార్త):** అల్లాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించామని పాఠశాల హెచ్ఎం రామచంద్రరావు తెలిపారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన విద్యార్థి తల్లిదండ్రులు అధికారుల రామచంద్రరావు దంపతులతో పాటు అధికారుల నరసింహారావు దంపతులు విగ్రహాన్ని అందజేశారని ఆయన తెలిపారు.

## మార్కెట్ కమిటీ సభ్యునికి ఘన సన్మానం




**ఎల్ఎన్ పేట, ఆగస్టు 29(వార్త):** ఎల్ఎన్ పేట మండలం పెద్దకోట గ్రామానికి చెందిన పలువురు జనసేన నాయకులు గురువారం పెద్దకోట దుర్గాదేవి ఆలయం వద్ద మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిరియా నాగేష్‌ను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దకోట జనసేన నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో నిందితులకు 10 ఏళ్ల జైలుశిక్ష, రూ.లక్ష జరిమానా

**పలాస, ఆగస్టు 29(వార్త):** పలాస జిఆర్పి స్టేషన్ పరిధిలో 42 కేజీలుతో గంజాయితో శంకరన్ మిశ్రా, సరోజ్ కుమార్ సాహెూ పట్టుబడిన నిందితులకు ఎన్డిపిఎస్ యాక్ట్ ప్రకారం వారిపై కేసు నమోదు చేసినటువంటి సబ్ ఇన్స్పెక్టర్ షేక్ షరీఫ్ విచారంలో జరిపినందున లైన్స్ ఇన్స్పెక్టర్ కే వెంకట్రావు సరైన సాక్షదారులతో ఛార్జ్ సీట్ ఫైల్ చేయడం వలన తదుపరి కోర్టు నందు పూర్వపు వాదాలను సక్రమంగా వాదించినటువంటి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కింజరాపు శ్రీనివాసరావు సరైన విధంగా వాదించడం వలన ముద్దాయిలు పై నేరం రుజువై ఉన్నందున శ్రీకాకుళం ఫస్ట్ ఏ డి జె కోర్టు జడ్జి పి భాస్కరరావు తీర్పునిస్తూ కేసులో నేరస్తుల పైన నేరం రుజువైనందున తీర్పుస్తూ ఇద్దరు ముద్దాయిలకుకన్విక్షన్ కింద 10 ఏళ్ళు జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించినట్టు శ్రీకాకుళం జిల్లా ఫస్ట్ ఏ డి జె కోర్టు వెల్లడించింది. ముద్దాయిలపై త్వరితగతిన విచారణ పూర్తి చేసి నిందితులకు శిక్ష విధించడం అభినందనీయంని జి ఆర్ పి పోలీసులు తెలిపారు. రైల్వే పరిధిలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి గవర్నమెంట్ రైల్వే పోలీస్ నిరంతరం కృషి చేస్తుందని, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ప్రస్తుత పలాస జి ఆర్ పి సబ్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు హెచ్చరించారు.

## ఘనంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ వేడుకలు

**మందస, ఆగస్టు 29(వార్త):** వికలాంగుల హక్కుల పోరాట సమితి 19వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం మందస మండలంలోని సొండిపూడి గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి భాస్కరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మదర్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పలువురు దివ్యాంగులకి ఉపకరణాలు అందజేశారు. నిరుపేద అయిన పొత్తంగి గ్రామానికి చెందిన ఇంటిబెహరా నవీన్ కుమార్ అనే దివ్యాంగునికి బ్యాటరీ ట్రై సైకిల్ అందించారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచి నళినిశ్రీనివాసరావు, గ్రామ పెద్దలు మిస్క మోహన్ రావు, మద్ది సురేష్, చింతాడ లక్ష్మీనారాయణ, అల్లుమల నారాయణ, మండలంలోని పలువురు దివ్యాంగులు హాజరయ్యారు.



# ఆస్తి కేసులను సమగ్రమైన దర్యాప్తుతో ఛేదించాలి

**-భౌతిక ఆధారాల ఆధారంగా త్వరితగతిన పరిష్కరించాలి**

**-ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి**



**పలాస, ఆగస్టు 29(వార్త):** సమగ్రమైన దర్యాప్తు, భౌతిక ఆధారాల ఆధారంగాతో పెండింగ్లో ఉన్న ప్రాపర్టీ కేసులు త్వరితగతిన ఛేధించాలని ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులును ఆదేశించారు. శుక్రవారం కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న డీఎస్పీ ఎం.వి అప్పారావు సిఐలు, ఎస్ఐలతో ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పెండింగ్ ఎన్.బి.డబ్ల్యూ అమలు ,(ప్రాపర్టీ కేసులు) చైన్ స్నాచింగ్,వాహనాల తెఫ్ట్ ఆలయాలు దొంగతనాలు, ఇళ్ళలో పగటి పూట, రాత్రి సమయంలో జరిగే ఆస్తి నేరాలు సంబంధించి కేసులు నమోదు దర్యాప్తు పై సమీక్ష సమావేశం నిర్వహించి పలు ముఖ్యమైన అంశాలపై దిశ నిర్దేశాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీసు స్టేషన్ లో ప్రాపర్టీ కేసులకు సంబంధించి గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు నమోదు దర్యాప్తు పెండింగ్, కేసుల దర్యాప్తులో సాధించిన ప్రగతి,ముద్దాయిల అరెస్టు, కేసులు పెండింగ్ నకు గల కారణాలు మొదలైన అంశాలు గూర్చి ఎస్పి ఆరా తీసి, అపరిష్కృతంగా ఉన్న కేసుల్లో పురోగతి సాధించాలన్నారు. సమగ్రమైన దర్యాప్తు తో ప్రాపర్టీ కేసులు త్వరితగతిన ఛేధించి, కేసు ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని ఎస్పీ పోలీసు అధికారులకు దిశ నిర్దేశాలు చేశారు. నేర ప్రవృత్తి, తరహా, విధానం బట్టి నేరస్తులను పట్టుకోవడానికి అవకాశం ఉంటుందని ఆ దిశగా దర్యాప్తు చేపట్టి, ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని ఎస్పీ తెలిపారు. ప్రత్యేక బృందాలుతో పాత నేరస్తులు, అనుమానిత వ్యక్తుల కదలికలుపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని ఎస్పీ స్పష్టం చేశారు. పలు కేసుల్లో పెండింగ్ ఉన్న ఎన్.బి.డబ్ల్యూపై దృష్టి పెట్టి త్వరితగతిన అమలు చేయాలని, పలు కేసులలో ముద్దాయిలు ఉన్న వ్యక్తులపై కోర్టు వారు జారీ చేసిన ఎన్.బి.డబ్ల్యూను పోలీస్ స్టేషన్ లా వారిగా ఎన్.బి. డబ్ల్యూ పెండింగ్, వాటి వివరాలు, పెండింగ్ నకు గల కారణాలు, ఎన్.బి.డబ్ల్యూ అమలు చేసేందుకు చేసిన ప్రయత్నం, ప్రగతి తదితర అంశాలపై పూర్తి స్థాయిలో ఆరా తీసి పెండింగ్ ఎన్.బి.డబ్ల్యూ త్వరితగతిన అమలు చేయాలని ఎస్పీ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో కాశీబుగ్గ డీఎస్పీ ఎం . వి అప్పారావు తోపాటు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

# పేదల కోసమే ఉచిత వైద్య శిబిరాలు




**మందస, ఆగస్టు 29(వార్త):** పేదల కోసం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు చింతాడ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మందస మండలంలోని సొండిపూడిలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, మందులను కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఇంటి వద్దకే వైద్యాన్ని అర్హులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో చింతాడ లక్ష్మి నారాయణ, మిస్క గణపతి, మిస్క మోహన్, అల్లుమల నారాయణరావు, మల్లారెడ్డి భాస్కరరావు, బస్కల మురళి, కొనారి సింహద్రి, మామిడి కళ్యాణ్, మద్ది మధుబాబు పాల్గొన్నారు.

# యోగా పోటీల్లో శ్రీకాంత్‌కు ప్రథమస్థానం

**ఇచ్ఛాపురం, ఆగస్ట్ 29 (వార్త):** ఆంధ్రప్రదేశ్ యోగా కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 24న జరిగిన రాష్ట్ర స్థాయి యోగా సెలెక్షన్‌లలో 22 నుండి 30 సంవత్సరాల విభాగంలో ఎం. శ్రీకాంత్ మహంతి అద్భుత ప్రతిభ కనబరిచి మొదటి స్థానాన్ని సాధించి బంగారు పతకాన్ని గెలుచుకున్నారు.ఈనెల 29 నుండి 31 వరకు నాగపూర్‌లో జరగనున్న జాతీయ యోగా పోటీలలో పాల్గొనబోతున్నారని రాష్ట్ర యోగా కోచ్ ఎం. రామకృష్ణ తెలిపారు. ఈ జట్టులో ఎం. సంతోష్, రఘురామయ్య, యశ్వంత్, నిహారిక, నిక్షిప్త, సాయి రాఘవేంద్ర, సంధ్యా, సునీత తదితరులు ఉన్నారు.ఈ జట్టుకు శ్రీ సురేంద్ర కుమార్ మేనేజర్‌గా వ్యవహరిస్తున్నారని యోగా కోచ్ ఎం. రామకృష్ణ వెల్లడించారు.




# రైల్వే సమస్యలు పరిష్కరించండి



**ఇచ్ఛాపురం, ఆగస్ట్ 29 (వార్త):** ఈస్ట్ కోస్ట్ రైల్వే భూభనేశ్వర్ లో11వ జెడ్ అర్ యు సి సి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జెడ్ అర్ యు సి సి సభ్యులు శ్రీనివాస్ రంగా రౌలో పాల్గొన్నారు.ఇచ్ఛాపురం, జాడుపూడి, బారువ, సోంపేట ,మందస , పలాస రైల్వే స్టేషన్లలో హాల్టులు, ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాసేజ్ లు, లిఫ్టులు, ర్యాంపులు, వెయిటింగ్ షెడ్లు వంటి అన్ని సమస్యలను ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంకి వివరించినట్లు తెలిపారు, తప్పనిసరిగా పరిష్కరించాలని కోరామని. దీనిపై సంతృప్తికరంగా స్పందించి ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తిచేస్తామని తెలిపారని చెప్పారు.

## కిల్లోయిలో కొనసాగుతున్న వినాయక సంబరాలు

**మందస, ఆగస్టు 29(వార్త):** శ్రీకిల్లమ్మతల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మందస మండలంలోని కొంకడాపుట్టి పంచాయతీ కిల్లోయి గ్రామంలో వినాయక చవితి మహోత్సవం ఘనంగా కొనసాగుతోంది. కుంకుమపూజ కార్యక్రమం, రెంటికోట భజనమండలిచే భజన కార్యక్రమం జరిగింది. 30న పూజలతో పాటు అన్నదాన మహా ప్రసాదం కార్యక్రమం మధ్యానం 12గంటల నుండి జరుగుతుందని నిర్వాహకులు చెప్పారు. భక్తులందరూ అన్నదాన మహాప్రసాదాన్ని స్వీకరించాలని కమిటీ కోరింది. 31న ఉదయం నుండి విఘ్నేశ్వర పూజలతో సాయంత్రం నిమజ్జన కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు.









**పలాస, ఆగస్టు 29(వార్త):** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషా దినోత్సవంగా ప్రకటించిందని, ఆయన తెలుగు భాషను వ్యావహారిక భాషగా తీర్చిదిద్దడంలో చేసిన కృషి విశిష్టమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తెలుగు శాఖ అధ్యాపకురాలు డాక్టర్ కె. గిరిజ తెలుగుభాష యొక్క ప్రాశస్త్యాన్ని వివరించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మేజర్ ధ్యాన్చంద్ చిత్రపటానికి ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి. మధు ఆధ్వర్యంలో 100 మీటర్లు, 200 మీటర్లు పరుగు పందెం, షాట్‌పుట్, లాంగ్‌జంప్, వాలీబాల్ పోటీలు నిర్వహించగా, విజేతలకు ప్రిన్సిపాల్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్. గణపతి రావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ పి. వెంకటరమణ, సైన్స్ విభాగాధ్యక్షులు ఎన్. శ్రీనివాస్ పట్నాయక్, లైబ్రేరియన్ నరసింహులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరంపల్లి – జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గిడుగు రామ్మూర్తి పంతులు, మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు పీ. గజేంద్ర రావు, జే. నారాయణ రావు తెలుగు ఉపాధ్యాయులు ఎం. అప్పలరామయ్య, ఆర్. ఇంద్రసేన రావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తలగాన హేమారావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రామకృష్ణాపురంలోని శ్రీ సత్య విద్యా విహార్ లో ఘనంగా జాతీయ క్రీడాదినోత్స్వము(నేషనల్ స్పోర్ట్స్ డే) వేడుకలు శుక్రవారం నిర్వహించారు. సందర్భంగా ఎన్ ఎస్ డి ఆకృతిలో శ్రీ సత్యసాయి విద్యావిహార్ విద్యార్థులు కూర్చొని క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాటలాడుతూ విద్యార్థి దశలో క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వాలని, తద్వారా వారిలో నిర్లిప్తత పోయి ఉత్తేజ ఉత్సాహాలు మెరుగుపడతాయని తెలియజేశారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ద్వాహదపడతాయని చెప్పారు. క్రీడలు ద్వారా సంపూర్ణ ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుందని చెప్పారు. చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని తెలిపారు. క్రీడల్లో రాణిస్తే ఉపాధి అవకాశాలు వస్తాయని చెప్పారు. వ్యాయామాపాధ్యాయులను కిరణ్, గురునాథ్ లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రీతీచౌదరి, అనుదీప్, మురళి, పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవం







**మందస, ఆగస్టు 29(వార్త):** తెలుగు భాషను పరిరక్షించే బాధ్యత తెలుగు ప్రజలందరిపై ఉందని పలువురు వక్తలు అన్నారు. పల్లి సారధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు యవ్వారి కాంతారావు అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు మోసా హరినాథ్ ను సత్కరిస్తూ.. మన అమ్మ భాష అయిన తెలుగు భాషను పరిరక్షించే బాధ్యత తెలుగు ప్రజలందరి పైన ఉందని తెలిపారు. మాతృభాషలో విద్యను అభ్యసిస్తే విద్యార్థులు లోతైన జ్ఞాన సముపార్జన చేయడమే కాకుండా శాస్త్రీయ దృక్పథం అభివృద్ధి చేసుకోగలరని తెలిపారు. తెలుగు భాషను నిరక్షరాస్య ప్రజలకు కూడా అందే విధంగా వ్యవహారిక భాష ఉద్యమాన్ని నడిపిన మహనీయుడు, వ్యవహారిక భాష పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు చిత్రపటానికి, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్ పర్సన్ దున్న కవితరమేష్, ఉపాధ్యాయులు గుంట కోదండరావు, కె.మాధవరావు, బి.అన్నపూర్ణ, ఎస్.పాపారావు, ఎన్.విష్ణుమూర్తి, సీతమ్మ, నాగభూషణ్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష, క్రీడా దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయుడు కూన వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గిడుగు రామ్మూర్తి పంతులు, మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలతో సత్కరించి, ఆయా రంగాల్లో వారు చేసిన సేవలు గూర్చి విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం స్థానిక తెలుగు ఉపాధ్యాయుడు ఎ.అప్పారావు, వ్యాయామ ఉపాధ్యాయుడు బి.రమేష్ లను సన్మానించారు. పాఠశాల విద్యార్థులకు తెలుగు టాలెంట్ టెస్ట్, ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యస్.గణేశ్వర రావు, జి.భీమారావు, జి.జానకమ్మ, యం.లక్ష్మణరావు, బి. పాపమ్మ, యం.చిత్రసేను. యం.దామోదరం, జి.గోపాలకృష్ణ, యస్.హారిక, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




మందస మండలంలోని అంబుగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అంబోడి సీతమ్మ అధ్యక్షతన జాతీయ మాతృ భాష దినోత్సవం, క్రీడా దినోత్సవం జరిగాయి. విద్యార్థులకు వక్తృత్వ, ఆర్ట్స్ పోటీ నిర్వహించి, విజేతలకు, విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

**నందిగాం, ఆగస్టు 29(వార్త):** జడ్పీహెచ్ఎస్ నందిగాం స్కూల్లో ప్రధానోపాధ్యా యురాలు కె. హేమలత అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయురాలు కె. హేమలత క్రీడ జ్యోతిని వెలిగించి వేడుకలు ప్రారంభించారు. గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.విద్యార్థుల భాషాంశాలు, క్రీడలు పైన పోటీ లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది బి.తవిటి నాయుడు, టి.వరప్రసాద్, ఎన్.రమేష్, పి. డి పి.యసోదమ్మ, కె.కుమారస్వామి, వి.సూర్యనారాయణ, పి.ఫల్గుణరావు, పి.యోగేశ్వరి, ఎపివి లక్ష్మి, కె.బాలచంద్రుడు, కె.అప్పారావు తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**జలుమూరు, ఆగస్టు 29 (వార్త):** జలుమూరు ఆదర్శ పాఠశాలలో శుక్రవారం గిడుగు రామ్మూర్తి జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యా యులు ఇప్పిలి మాధవ రావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు భాష గొప్పతనంపై పలువురు ఉపాధ్యాయులు తెలియజేశారు.



**ఇచ్ఛాపురం, ఆగస్ట్ 29 (వార్త):** శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు స్కూల్ చైర్మన్ డి. కృష్ణమూర్తి రెడ్డి నిర్వహించారు.. గిడుగు వెంకట రామ్మూర్తి మరియు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల తో సత్కరించారు. ఈ కార్యక్రమం లో స్కూల్ మేనేజర్ కె.సి.పూరి, ఉపాధ్యాయులు సురేఖ, రవి, శాంతి, యశోద, జయలక్ష్మి, మీనా, పార్వతి, ప్రమీల,సరోజినీ, దేవి, స్నేహ, శిరీష యస్. పి. యల్స్. జిహారిక, యువశ్రీ ఇంటరాక్ట్ ప్రెసిడెంట్ మోహన్ ప్రియా సెక్రటరీ డి. హర్ష వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు విధ్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం సెక్రటరీ జోహార్ ఖాన్ ఎం ఈ ఓ అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించారుఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐబి పండ, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు కైలాష్ పండా, డి రాము,, తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంగీత, వనజ, లల్లి తదితరులు పాల్గొన్నారు.హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ జయంతిని పురస్కరించుకుని ఈదుపురం జిల్లా పరిషత్ కాంద్ర వార్డు పాఠశాలలో క్రీడా దినోత్సవ కార్యక్రమం హెచ్ ఎం ఉమామహేశ్వరి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.తెలుగు భాషా దినోత్సవం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మపురం లో ఎం ఈ వో 2 ఎస్.విశ్వనాధం ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తెలుగు భాషా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దుర్యోధన దోలాయి,అధ్యాపకులు సీతమ్మ శివకుమార్ మోహనరావు రాజేంద్ర, బృందావనం దేవరాజు,తెలుగు అధ్యాపకులు లోకేశ్,సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నరు. ఈదపురం గ్రామంలో బెహర వీధి గ్రాండ్ లోనే నెహ్రు యువ కేంద్ర శ్రీకాకుళం, మేరా యువ భారత్, హంగేర బెహరా, ఆధ్వర్యంలో నిర్వహించారు.ఫస్ట్ ప్రైజ్ నిరంజన్, సెకండ్ ప్రైజ్ సోనియా, మాజీ ప్రెసిడెంట్ గయ రామచంద్ర బెహరా పాల్గొన్నారు.స్వర్ణ భారతి లో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ చాట్ల తులసీదాసు రెడ్డి, నీలిమా రెడ్డి,మహేశ్వరి రెడ్డి,శ్రీనివాసరావు పాల్గొన్నారు.


Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546